# వాల్మీకులు కార్యదక్షులు

- ఎస్టీ రిజర్వేషన్ సాధించుకుందాం
- బోయలు రాజకీయంగా ఎదగాలి
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తిలో వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి


వాల్మీకి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 2 : వాల్మీకులు కార్యదక్షులని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఢిల్లీ మెడలు ఎలా వంచామో.. వాల్మీకుల రిజర్వేషన్ కోసం కూడా ఢిల్లీ మెడలు వంచి సాధించుకుందామని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రం శివారు లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం వాల్మీకులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాల్మీకుల అంశాన్ని మొట్టమొదటగా 2007 అక్టోబర్ 7న జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభలో ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ దృష్టికి తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రాలో ఎస్టీలుగా, తెలంగాణలో బీసీలుగా ఎలా ఉంటారని, తెలంగాణ ఏర్పాటు అనంతరం తెలంగాణలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుందామని తెలిపామన్నారు. ఓ మతానికి, కులానికి రిజర్వేషన్ కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ రిజర్వేషన్ కోసం చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేసి అధ్యాయనం చేయించారన్నారు. 6శాతం ఉన్న ఎస్టీ రిజర్వేషన్ 10కి పెంచి దానిలో వాల్మీకులను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి రిజర్వేషన్ డిమాండ్‌ను చాటి చెప్ప డానికి రాష్ట్రంలోని వాల్మీకులను ఢిల్లీకి పంపించినట్లు గుర్తుచేశారు. 50ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడైనా వాల్మీకులను పట్టించుకున్న పాపన పోలేదన్నారు. మొదటిసారిగా వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని డిమాం డ్ చేసింది కేసీఆర్ మాత్రమే అని తెలిపారు. దీనిపై ప్రతిపక్షాలు మాట్లాడితే మీరు గట్టిగా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. రేపటి తరానికి చదువుతోపాటు సంస్కారం చిన్నప్పటి నుంచే.. అలవాటు చేయాలన్నారు. అప్పుడే వారికి సమా జంపై గౌరవం పెరుగుతుందన్నారు. రాష్ట్రం వచ్చాకనే ప్రజల బతుకులు మారా యన్నారు. భూమి ఉన్న వారికి సాగు నీరు, ఉచిత విద్యుత్, పంట పెట్టుబడి సాయం తదితర వస్తున్నాయని, గ్రామాల్లో వలసలు పోయినోళ్లు తిరిగి వచ్చారన్నారు. పల్లె పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. రాష్ట్రంలో తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆసరా పింఛన్లు పెంచుతామని పేర్కొన్నారు. కేసీఆర్ ఏదైతే చెబుతాడో అది కచ్చితంగా చేస్తాడని ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. రైతు బంధు మినహా మిగిలిన 50లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమాను అందించనున్నారని తెలిపారు. ఆసరా పింఛన్ లబ్ధిదారులు కాకుండా మిగిలిన మహిళలకు సౌభా గ్యలక్ష్మి పథకం ద్వారా ఆసరా కానున్నదన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీని అందించాలని కోరారు.

అంతకుముందు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వాల్మీ కులు ఎస్టీ జాబితాలో కలపాలన్నది న్యాయమైన డిమాండ్ అని అన్నారు. వాల్మీకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు మంత్రి నిరంజన్ రెడ్డి ముందుంటారన్నారు. కరోనా సమయంలో ప్రపంచ వ్యాప్తంగా కరువు పరిస్థితులు అలుముకుంటే తెలంగాణలో కరువుకు అవకాశం లేకుండా వ్యవసాయానికి పెద్ద పీట వేయడంతో కరువు పరిస్థితులను తరిమి కొట్టారన్నారు. అనంతరం వాల్మీకులు మాట్లాడుతూ వాల్మీకుల రిజర్వేషన్ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతుందన్నారు. నియోజకవర్గంలో వాల్మీకి భవనం కోసం ప్రభుత్వ భూమి కేటాయించారన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోనే బాధ్యత వాల్మీకులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల నియోజకవర్గ సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ విజయ్‌కుమార్, రీజినల్ అథారిటీ సభ్యుడు అవుల రమేశ్, కౌన్సిలర్ అలైఖ్య తిరుమల్, వాల్మీకి నాయకులు, హరి శంకర్‌నాయుడు, వేణుగోపాల్, రవి, సునీల్, మధులత తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వాల్మీకులు


సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు

## కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి

- సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష
- రానున్న రోజుల్లో ఆత్మకూరుకు పూర్వవైభవం
- 6న సీఎం సభను జయప్రదం చేయాలి
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 2 : దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పరి పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్‌ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఆపార్టీ మండల ముఖ్యనాయకులు, బూత్ కమిటీల ప్రతినిధులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన పేద కుటుంబాలకు రూ. 5లక్షల బీమా పథకాన్ని బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిందన్నారు. సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలు ప్రతినెలా రూ. 3వేలు, అన్నపూర్ణ ద్వారా సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు రైతుబంధును ఐదేండ్లలో రూ. 16వేలు పెంచడం ఇలా కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామాల్లోకి వస్తారని, ఇన్నాళ్లు వారు ఏం చేశారని నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్షని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏనాడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. ఓట్ల కోసమే ఆ పార్టీలు ప్రజల్లోకి వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఆత్మకూరుకు తప్పక పూర్వ వైభవం వస్తుందన్నారు. రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను తప్పక నెరవేరుస్తానని హామీనిచ్చారు. ఇప్పటికే నిర్మాణాత్మక ప్రక్రియ ప్రారంభమైందని, ఎన్నికలు పూర్తవ్వగానే ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష తీరుతుందన్నారు. మూడోసారి ముచ్చటగా సీఎం కేసీఆర్‌ను, తనను కూడా భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 6న మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి సీఎం కేసీఆర్ రానున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సభకు హాజరవ్వాలని, సభలో సీఎం కేసీఆర్ మరిన్ని వరాలు కురిపిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎన్నికలు పూర్తయ్యేవరకు సైనికుడిలా పనిచేయాలన్నారు. ప్రణాళికాబద్ధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. ఇప్పటి వరకు లబ్ధిపొందిన గడప గడపకూ వెళ్లి ఓట్లను అభ్యర్థించాలన్నారు.

### పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మూలమల్లలో జరుగుతున్న పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం మధ్యాహ్నం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో సమావేశమై ప్రచారం ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, పీఏసీసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌పై గులాబీ జెండాను ఎగరేద్దాం

- జూపల్లిని శాశ్వతంగా ఇంటికి పంపుదాం
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు


ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వల్లభాపురం తండాకు చెందిన గిరిజన సంఘం జిల్లా నాయకులు

కొల్లాపూర్, నవంబర్ 2 : ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కొల్లాపూర్ కోటపై గులాబీ జెండాను ఎగరేద్దామని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి జూపల్లిని ఓడించి శాశ్వతంగా ఇంటికి పంపుదామని,పార్టీ శ్రేణులు సైనికులుగా పనిచేస్తూ ప్రజలను సన్నద్ధం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆ పార్టీ నాయకుడు చంద్రశేఖరాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ 19ఏండ్లు ఎమ్మెల్యేగా, అనేక మంత్రి పదవులను చేసి నియో జకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ప్రజలను ఓటు అడిగే హక్కు వారికి లేదని, ఆ హక్కు ఒక్క బీఆర్‌ఎస్ పార్టీకే ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పట్టణానికి చెందిన 130 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సాయిరాంయాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నా యకుడు రంగినేని అభిలాశ్‌రావుతోపాటు పలువురు కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### భారీగా చేరికలు

పెద్దకొత్తపల్లి/పెంట్లవెల్లి/వీపనగండ్ల, నవంబర్ 2 : మండలంలోని మరికల్, బాచారం, నారాయణపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 300మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా పెంట్లవెల్లి మం డలం మంచాలకట్టకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సులిగిరి నాగరాజు, చింతలగారి నారాయణలతోపాటు మరో 10 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీపనగండ్ల మండలంలోని వల్లభాపురం తండాకు చెందిన గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌నాయక్, కార్యదర్శి శివుడునాయక్‌తోపాటు వెంకటేశ్, రాజు, బాబు, శివుడు, రాము, శ్రీను, లాలు, సోమ్లా నాయక్‌తో కలిసి బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

## మంత్రికి లక్ష మెజారిటీ రావాలని పాదయాత్ర

పెబ్బేరు, నవంబర్ 2 : వనపర్తి నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ తరఫున పోటీలో ఉన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి లక్ష ఓట్ల మెజారిటీ రావాలని ఆకాంక్షిస్తూ ఇద్దరు కార్యకర్తలు గురువారం పాదయాత్ర నిర్వహించారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు బొల్లి వెంకటేశ్, పొల్లెల రాముడు తమ గ్రామం నుంచి జోగుళాంబ గద్వాల జిల్లా బీచుపల్లి క్షేత్రం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరంజన్‌రెడ్డి రెండో సారి ఎమ్మెల్యేగా గెలవాలని, కేసీఆర్ మూడో సారి సీఎం కావాలని వారు ఆకాంక్షించారు.


పాదయాత్ర చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు